

# పెన్ పవర్
## తెలంగాణ రౌండప్

ఆదివారం | 6 ఏప్రిల్ 2025 | పేజీలు 8

### భద్రాద్రి రామయ్య ఎదుర్కోలు ఉత్సవం..

# పోటెత్తిన భక్తులు

**హైదరాబాద్ పెన్ పవర్:**భద్రాచలంలో ఎదుర్కోలు ఉత్సవం ఘనంగా జరుగుతోంది. రాములోరిని చూడటానికి భక్తులు పోటెత్తారు. తెలుగు రాష్ట్రాల నుంచి స్వామి వారికి కల్యాణ తలంబ్రాలతో పాదయాత్రగా భక్తులు భద్రాచలం చేరుకుంటుండటంతో భక్తాద్రిగా మారింది. పాదయాత్రగా శిరస్సుపై తలంబ్రాలను తీసుకుని ఆలయానికి చేరుకుని స్వామికి సమర్పించారు. క్యూలైన్లలో భక్తులు కిటకిటలాడారు. సీతారామయ్య దర్శనం కోసం భక్తులు వేచి చూశారు. ఏప్రిల్ 6న మిథిలాస్టేడియంలో జరిగే సీతారాముల కల్యాణానికి సీఎం రేవంత్ రెడ్డి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు తీసుకొస్తున్నారు. స్టేడియంలో సెక్టార్లు ఏర్పాటు చేసి పొగమంచు యంత్రాల ద్వారా చల్లదనం కల్పిస్తున్నారు. 2.50లక్షల లడ్డూలు భక్తుల కోసం సిద్ధం. చేశారు. 2.50 క్వింటాళ్ల తలంబ్రాలను కూడా భక్తులకు పంపిణీ చేసేందుకు 80 కౌంటర్లు ఏర్పాటు చేశారు. 1800 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. పోలీసులు క్యూఆర్ కోడ్ ద్వారా భక్తులకు కల్పించే సదు పాయాలను తెలియజేసేలా ఫ్లెక్సీలు ముఖ్య కూడళ్లలో ఏర్పాటు చేశారు. పట్టాభిషేకానికి 7వ తేదీన గవర్నర్ జిష్ణుదేవ్ పర్మ వస్తున్నారు. లోక కల్యాణంగా భావించే రాములోరి కల్యాణానికి దక్షిణ అయోధ్య భద్రాద్రి దివ్యక్షేత్రం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది.

## డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్‌కి..
# అడిషనల్ కలెక్టర్ నివాళులు..

ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..



బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు అరగపిస్తున్న అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

- బాలానగర్‌లోని నర్సాపూర్ క్రాస్ రోడ్డులో ఘనంగా బాబూజీ జయంతి వేడుకలు..
- షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు..
- సంఘసంస్కర్త, మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్‌కి పూలమాల వేసిన జేసి..
- అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమ సమాజ స్థాపనకు శ్రమించిన బాబూజీ..
- కులాంతర వివాహాలకు ప్రభుత్వం అందించే చెక్కులు పంపిణీ..

-2 లో

## తెలంగాణలో మరో పదేళ్లు కాంగ్రెస్‌దే పవర్



హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణలో మరో పదేళ్లు కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుందని మంత్రి కొండా సురేఖ జోస్యం చెప్పారు. రాష్ట్ర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. బీఆర్ఎస్ నా యకుల మాటలు నమ్మొద్దని సూచించారు. శనివారం (ఏప్రిల్5) వరంగల్?లోని గోవిందరాజుల గుట్ట వద్ద మంత్రి కొండా సురేఖ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదేనని అన్నారు. సన్న బియ్యం పంపిణీని అన్ని వర్గాలు స్వాగతిస్తున్నాయని.. ఏ ప్రభుత్వం అధికారంలో

-4లో

## బాలాపూర్ ఎక్స్ రోడ్డులో.. మహనీయుడికి నివాళులు..

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..



- సంఘసంస్కర్తకు నివాళులు అర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..
- కాంగ్రెస్ సీనియర్ నేత చల్లా నర్సింహరెడ్డి బాబూ జగజ్జీవన్ రామ్‌కు నివాళులు..
- బీజేపీ, కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు జయంతి వేడుకలో పాల్గొన్నారు..
- స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ మస్కర్త బాబూ జగజ్జీవన్ రామ్ 118వ జయంతి..
- మహేశ్వరం నియోజకవర్గం తోట్ల శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు..
- బీహార్‌లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన బాబూ జగజ్జీవన్ రామ్ ప్రసిద్ధుడు..
- భారత పార్లమెంట్‌లో 40 ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులతో పాటు ఉప ప్రధానిగానూ..

-3లో



## డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయాలు ఒకరకంగా మన దేశానికి మేలు

- పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపు చూస్తున్నారన్న మంత్రి
- పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడి
- పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు అండగా ఉంటామన్న మంత్రి

హైదరాబాద్ పెన్ పవర్:వివిధ దేశాల ఉత్పత్తులపై సుంకాలను విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయం ఒక రకంగా మనకు మేలు చేస్తుందని తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గ్లోబల్ ఇండియా బిజినెస్ ఫోరం (జీఐబీఎఫ్) ఆధ్వర్యంలో పార్క్ హయత్‌లో నిర్వహించిన "ఇండియా–లాటిన్ అమెరికా, కరేబియన్ కంట్రీస్ బిజినెస్ కాంక్లేవ్" రెండో ఎడిషన్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో పెట్టుబడులు పెట్టాలనుకునే పారిశ్రామికవేత్తలు భారత్ వైపు

-4 లో



# డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్‌కి.. అడిషనల్ కలెక్టర్ నివాళులు..

## ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి..

- బాలానగర్‌లోని నర్సాపూర్ క్రాస్ రోడ్డులో ఘనంగా బాబూజీ జయంతి వేడుకలు..
- షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు..
- సంఘసంస్కర్త, మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్‌కి పూలమాల వేసిన జేసి..
- అణగారిన వర్గాల అభ్యున్నతికి, సమ సమాజ స్థాపనకు శ్రమించిన బాబూజీ..
- కులాంతర వివాహాలకు ప్రభుత్వం అందించే చెక్కులు పంపిణీ..



బాబూ జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు అరగపిస్తున్న అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డి..



బాబూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన, అడిషనల్ కలెక్టర్, ఆర్డీవో, ఏసిపి..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, ఏప్రిల్ 5:** దళితుల అభ్యుదయానికి నిరంతరం కృషి చేసిన సంఘసంస్కర్త భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కొనియాడారు.. శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నర్సాపూర్ క్రాస్ రోడ్ బాలానగర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి సమ సమాజ స్థాపనకు జీవితకాలం శ్రమించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు.. దేశానికి ఆయన చేసిన సేవలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు.. 40 సంవత్సరాలు సుదీర్ఘంగా పార్లమెంటు, శాసనసభలో వివిధ హోదాలలో పని చేసి బడుగుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు తన సేవలను అందించారని పేర్కొన్నారు.. రాజ్యాంగంలోని చట్టాల సవరణలను, హక్కులను బడుగు బలహీన వర్గ ప్రజల అభివృద్ధికి ఉపయోగించిన మహనీయుడు బాబూజీ అన్నారు.. కార్యక్రమంలో కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వం అందించే ప్రోత్సాహక చెక్కులను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అందజేశారు.. దళితుల అభ్యున్నతికి కృషిచేసిన వారికి దళిత రత్న అవార్డులు అదనపు కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు.. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఆలపించిన పాటలు అందరినీ ఎంతగానో ఆహ్లాద పరిచాయి శ్రీ వెంకటేశ్వర నృత్య నికేతన్ ఆధ్వర్యంలో ప్రతిభా రాజ్ గౌడ్ అధ్యక్షతన చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.. మల్కాజ్గిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్యాంప్రకాష్, బాలానగర్ ఏసిపి, షెడ్యూల్ కులాల వివిధ సంఘాల అధ్యక్షులు సభ్యులు సంబంధిత అధికారులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..








# బాలాపూర్ ఎక్స్ రోడ్డులో.. మహనీయుడికి నివాళులు..

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..





- సంఘసంస్కర్తకు నివాళులు అర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి..
- కాంగ్రెస్ సీనియర్ నేత చల్లా నర్సింహరెడ్డి బాబూ జగజ్జీవన్ రామ్‌కు నివాళులు..
- బీజేపీ, కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు జయంతి వేడుకలో పాల్గొన్నారు..
- స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ మస్కర్త బాబూ జగజ్జీవన్ రామ్ 118వ జయంతి..
- మహేశ్వరం నియోజకవర్గం తోట్ల శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు..
- బీహార్‌లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చిన బాబూ జగజ్జీవన్ రామ్ ప్రసిద్ధుడు..
- భారత పార్లమెంట్‌లో 40 ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులతో పాటు ఉప ప్రధానిగానూ..

**మహేశ్వరం, పెన్ పవర్, ఏప్రిల్ 5:** సంఘసంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధుడు, సమానత్వం కోసం అంకితమైన, రాజకీయ వేత్త మాజీ భారత ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు బాలాపూర్ ఎక్స్ రోడ్డులో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. రంగారెడ్డి జిల్లా మహేశ్వర నియోజకవర్గం బాలాపూర్‌లో ఎమ్మార్పీఎస్ మండలం ఇంచార్జ్ తోట్ల శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేత చల్లా నరసింహారెడ్డి, పలువురు ఎమ్మార్పీఎస్ నేతలు పాల్గొని బాబు జగజ్జీవన్ రామ్‌కు ఘనంగా నివాళులు అర్పించారు.. 118వ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి బాలాపూర్ ఎక్స్ రోడ్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి ఉత్సవాలలో తొట్ల శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ వివక్షలు ఎదుర్కొంటున్న కులం నుండి వచ్చిన ఆయన, స్వాతంత్ర పోరాటం లోనూ, రాజకీయాల్లోనూ రాణించి, ఎమర్జెన్సీ సమయంలో ఇందిరా గాంధీనే ఎదిరించి, సొంత రాజకీయ పార్టీ పెట్టి విజయం సాధించిన ఒక ధిక్కార స్వరం డాక్టర్ బాబూ జగజ్జీవన్ రామ్ అంటూ కొనియాడారు. వ్యవసాయ శాఖ మంత్రిగా, రైల్వే మంత్రిగా, రక్షణ మంత్రిగా, దేశానికి ఎనలేని సేవలు అందించిన మహనీయుడు అంటూ పేర్కొన్నారు.కుల మతాలకు అతీతంగా సేవలు అందించిన ఫ్రీడం ఫైటర్ బాబూజీగా ప్రసిద్ధుడు అని అన్నారు.. ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్‌లను నేటివరకు కొనసాగించటానికి కారకుడు బాబూజీ, దండోరా ఉద్యమం తరువాత దేశం గుర్తించింది, అలాంటి మహోన్నత వ్యక్తిని దండోరా ఉద్యమం దేశం మొత్తం తెలిసేలా చేసింది కూడా బాబూ జగజ్జీవన్ రామ్ అంటూ ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు.. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల్ బాబు జగ్జీవన్ రావ్ కమిటీ అసోసియేషన్ పక్షాన తోట్ల శ్రీనివాస్ మాదిగ, ముచ్చర్ల ఆనంద్ మాదిగ, పుల్లన్న మాదిగ ఆలంపల్లి అంజయ్య మాదిగ, జిల్లా విజయ్ కుమార్ మాదిగ, డీకే నరసింహ మాదిగ,జనార్ధన్ మాదిగ, గుద్దేటి నరసింహ మాదిగ కంబాలపల్లి శ్రీనివాస్ మాదిగ, ముచ్చర్ల శ్రావణ్ మాదిగ, కండ్లపల్లి నరేందర్ మాదిగ పరశురాం మాదిగ, పాల్గొన్నారు..





## మంత్రి పదవిపై మరోసారి గళం విప్పిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

**రంగారెడ్డి: పెన్ పవర్:** ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మరోసారి మంత్రి పదవిపై స్పందించారు. ప్రతి జిల్లాకు ఒక మంత్రి పదవి ఉండాలని రాహుల్ గాంధీని కోరాను. తన మంత్రి పదవికి ఏమైనా సామాజిక వర్గాలు అడ్డుగా ఉంటే తాను రాజీనామా చేయడానికి సిద్ధమన్నారు మల్రెడ్డి రంగారెడ్డి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ప్రతి పేద కుటుంబం సన్నా బియ్యం తినాలనేదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం. ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానాల్లో ఆరు పథకాలు చెప్పినట్లుగా ప్రజలకు అందచేస్తున్నది. రాష్ట్రాన్ని 7 లక్షల కోట్ల రూపాయలు అప్పుల పాలు చేసిన ఘనత కేసీఆర్ ది. త్వరలో అర్హులైన పేదలకు ఇల్లు కట్టించే బాధ్యత కాంగ్రెస్ పార్టీదే. ఇది ప్రజా పాలన. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే ప్రతి గింజ పేదలకు చెందాలి. అధికార యంత్రాంగం మొత్తం రేషన్ పంపిణీపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో.. బాబూజీ జయంతి వేడుకలు..

## మేడ్చల్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు రాసమల్ల యాదగిరి ఘనంగా నివాళులు..



కుత్బుల్లాపూర్ మున్సిపల్ సర్కిల్‌లో బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..

**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, ఏప్రిల్ 5:** ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మున్సిపల్ సర్కిల్‌లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు.. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు రాసమల్ల యాదగిరి మాదిగ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగానికి రైటర్ అయితే.. డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ఒక ఫైటర్‌గా దళితుల అభ్యున్నతికి పనిచేశారని కొనియాడారు.. అదేవిధంగా అత్యధికంగా పార్లమెంటరీ మెంబర్‌గ ,స్వాతంత్ర సమరయోధులుగా ఉప ప్రధానిగా ఈ దేశానికి ఎన్నో సేవలందించారని యాదగిరి గుర్తు చేసుకున్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి ఇసురం రమేష్ మాదిగ, ముఖ్య సలహాదారు మట్టా నర్సింలు మాదిగ, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు నడిమి దొడ్డి సలోమి, పిల్లి రత్నకాంత్, వెంకటేష్, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ మళ్లీ డుమ్మా.. రాష్ట్రవ్యాప్తంగా జోరుగా చర్చ



**హైదరాబాద్ పెన్ పవర్:** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత డుమ్మాలకు కేరాఫ్ గా మారారు. కీలక సమావేశాలకు గైర్హాజరవుతుండటం గమనార్హం. 2023 డిసెంబర్ 7న కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరింది. అప్పటి నుంచి ఆయన కేవలం రెండు సార్లు మాత్రమే అసెంబ్లీకి హాజరయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రధాన ప్రతిపక్ష నేతగా కొనసాగుతున్న కేసీఆర్ కీలక సమావేశాలకు డుమ్మా కొట్టడం చర్చనీయాంశమైంది. ఇవాళ మూడు కీలక సమావేశాలు జరిగాయి. వీటన్నింటికీ ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో కేసీఆర్ హాజరై తన అభిప్రాయాన్ని వెల్లడించాల్సి ఉంది. కానీ ఈ మూడు మీటింగ్ లకు కేసీఆర్ వెళ్లలేదు. ఇదే సమయంలో ఎర్రవల్లిలోని తన ఫాంహౌస్ లో నల్లగొండ, మహబూబ్ నగర్ జిల్లాల నేతలతో పార్టీ సిల్వర్ జూబ్లీ సమావేశానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తిలో జరపతలపెట్టిన సమావేశానికి జన సమీకరణపై మాట్లాడారు. ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో జీత భత్యాలు తీసుకుంటూ.. అదనపు సెక్యూరిటీ, ఇతర సౌకర్యాలు పొందుతున్న ఆయన సమావేశానికి రాకపోవడం హాట్ టాపిక్ గా మారింది.

### సెలెక్షన్ కమిటీ మీటింగ్ కు కూడా..

రాష్ట్రంలో హెచ్ఆర్సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌లు అత్యంత కీలక కమిషన్‌లు. హెచ్ఆర్సీలో చైర్మన్, ముగ్గురు కమిషన్ సభ్యుల స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. సమాచార కమిషన్‌కు సంబంధించి కమిషన్ చైర్మన్, ఐదుగురు కమిషనర్‌ల స్థానాలు కొంతకాలంగా పెండింగ్‌లో ఉంటూ వస్తున్నాయి. లోకాయుక్త, ఉపలోకాయుక్త కూడా ఖాళీగా ఉన్నాయి. ఈ మూడు కమిషన్ల భర్తీ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ సెలెక్షన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ మూడింటికి సెలక్షన్ కమిటీలో ముఖ్యమంత్రి చైర్మన్‌గా ప్రధాన ప్రతిపక్ష నేత హోదాలో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ తదితరులు సభ్యులుగా ఉంటారు. ఈ సెలక్షన్ కమిటీ సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సిందిగా ఆహ్వానం పంపారు. ఆయన రాలేదు . ఈ సమావేశంలో ఎవరెవరిని కమిషన్ చైర్మన్‌లుగా నియమించాలి, అలాగే సభ్యులుగా ఎవరిని నియమించాలనే దానిపై చర్చ జరిగింది.

### 15 నెలలు దాటినా నో డిప్యూటీ

అసెంబ్లీలో ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్.. బీఆర్ఎస్ ఎల్పీకి డిప్యూటీ లీడర్ ను నియమించలేదు.

శాసన సభలో జరిగే బీఏసీ సమావేశాలకు మాజీ మంత్రులు హరీశ్ రావు, వేముల ప్రశాంత్ రెడ్డి హాజరవుతున్నారు. దీనిపై మంత్రి కోమటిరెడ్డి పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ఎల్పీ నేత సభకు రాలేదని, హరీశ్ రావు సాధారణ ఎమ్మెల్యే మాత్రమేనని, ఆయనకు అంత సమయం ఎందుకు ఇస్తున్నారంటూ ప్రశ్నించారు. అయినా కేసీఆర్ స్పందించలే.. డిప్యూటీ లీడర్ ఎవరో ప్రకటించలేదు.

## తెలంగాణలో మరో పదేళ్లు కాంగ్రెస్‌దే పవర్

- మొదటి పేజి తరువాయి

ఉన్న సన్న బియ్యం పంపిణీ ఆగదని స్పష్టం చేశారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. వరి సాగులో తెలంగాణ దేశంలోనే అగ్రగామిగా నిలిచిందని.. విదేశాలకు కూడా బియ్యం ఎగుమతి చేస్తున్నామని తెలిపారు. ఆహార భద్రత చట్టం తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం మిల్లర్లకు లాభం చేసే విధంగా పని చేసిందని విమర్శించారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందే నీళ్ళు, నిధులు, నియమాకాల కోసమని.. కానీ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలు ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తోందని.. ప్రభుత్వం చేస్తోన్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నేతలు బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషన్ల కోసమే లక్షకోట్లు పెట్టి కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టించాడని.. అందుకే అది నాలుగేళ్లకే కుంగిపోయిందని విమర్శించారు.

## డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయాలు ఒకరకంగా మన దేశానికి మేలు

- మొదటి పేజి తరువాయి

చూస్తున్నారని అన్నారు. ఈ పరిణామాన్ని అనుకూలంగా మార్చుకొని ఎక్కువ పెట్టుబడులు ఆకర్షించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రాబోయే రోజుల్లో దేశ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. తెలంగాణ ఎంఎస్ఎంఈలు ప్రపంచవ్యాప్తంగా సత్తా చాటేలా ప్రత్యేక పాలసీని తీసుకువచ్చామన్నారు.

తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని అన్నారు. జహీరాబాద్ నిమ్జ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆరు అంతర్జాతీయ స్థాయి సంస్థలు ముందుకు వచ్చాయని తెలిపారు. ఇందులో మూడు కొరియా కంపెనీలు ఉన్నట్లు వెల్లడించారు. పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించి, పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహిస్తామన్నారు.

# శ్రీరామనవమి ప్రత్యేకం 2025: ఆదివారం సీతారాములకళ్యాణం ఎంతో విశిష్టత .. ఎందుకో తెలుసా..






**హైదరాబాద్ పెన్ పవర్:**శ్రీ విశ్వావసు నామ సంవత్సరంలో శ్రీరామనవమి.. రామయ్య కళ్యాణం .. ఆదివారం రావడం విశేషం. రామయ్యకు ఆదివారం అంటే ఎంతో ప్రీతికరమైనది. దీంతో ఆ రోజున స్వామివారి కల్యాణాన్ని కనులారా తిలకిస్తే అంతా శుభమే జరుగుతుందని భక్తుల విశ్వాసం, శ్రీ రామచంద్ర మూర్తి సూర్యవంశంలో జన్మించారు. మానవుడు వైవశ్వత మనువు సంతానం కాబట్టి మనమంతా మనుషులం. సూర్యుని కుమారుడు మనువు. మానవజాతికి ఆది పురుషుడని కూడా అంటారు. ఆది అనగా సూర్యుడు. అందుకే ఆదివంశం విశుద్ధుడు అని పేరు. ఆదివారం అనగా రామచంద్రునికి సంబంధించిన వారం. ఈ ఏడాది (2025) ఆదివారం శ్రీరామ నమవి.. రామ కల్యాణం కావడం ఎంతో విశేషమని పండితులు చెబుతున్నారు. పురాణాల్లో సూర్యుడిని నవగ్రహాలకు రాజుగా అభివర్ణించారు. సూర్యుడు, ఇతర గ్రహాలు మేరు పర్వతం చుట్టూ ప్రదక్షిణం చేస్తాయి. మేరువు కుమారుడు భద్రుడు. ఆ భద్రమహర్షి వెలసిన క్షేత్రమే భద్రాద్రి. ఏ విధంగా మేరు చుట్టూ గ్రహాలు తిరుగుతుంటాయో అలాగే మేరుపుత్రుడైన భద్రుని కొండ చుట్టూ సకల దేవతల అనుగ్రహాలు తిరుగుతుంటాయి. అలా గ్రహాలన్నింటికీ ప్రభువైన సూర్యుని వారం నాడే సకల దేవతలకు ప్రభువు అయిన రాముని కల్యాణం జరగడం విశేషం. ఆదివారం కల్యాణం వీక్షించడం వల్ల పదవీలాభం, ఐశ్వర్యం ప్రాప్తిస్తాయని పెద్దలు చెబుతుంటారు.

**భద్రాద్రి విశిష్టత మరెక్కడా కానరాదు**

రెండు చేతుల్లో లీలా పద్మాలు ఉంటే ఆ మూర్తిని లక్ష్మీదేవి అంటారు. ఆ రకంగా భద్రాచలంలో స్వయంభూగా వెలసిన రాముడు పద్మాసనంలో భక్తులకు దర్శనమిస్తే ఎడమ వామాంకము (తొడ) పై సీతమ్మ వారు ఆసీనులు కావడమే కాకుండా రెండు చేతుల్లో పద్మాలు దర్శనమిస్తాయి. ఎడమ చేయిలో పద్మం భక్తులకు దర్శనమిస్తుండగా కుడి చేతిలో పద్మం రామయ్య వీపునకు ఆనించినట్లుగా ఉంటుంది. ఇటువంటి విలక్షణమైన రూపం మనం ఎక్కడా చూడలేం. ఏ ఆలయంలోనైనా స్వామివారిని చూస్తే మధ్యలో స్వామి వారు దర్శనం ఇస్తారు. కానీ భద్రాద్రిలో మధ్యలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇస్తారు. కాగా, రెండు చేతుల్లో పద్మాలుం డీ భద్రాద్రిలో లక్ష్మీ అమ్మవారు సీతామహాలక్ష్మిగా దర్శనమిస్తుంటే ఆమె భర్త రామనారాయణుడిగా దర్శనమిస్తుండడం ఇక్కడ ప్రత్యేకత..

**ఆస్థాన పురోహితులు** : సుప్రభాత సమయంలో పంచాగ పఠనం చేస్తారు. అభిషేక సమయంలో మంత్రాలు చెప్పడం. భక్త రామదాసు 24 చూర్ణికలతో రచించిన సంక్షిప్త రామాయణాన్ని పఠిస్తారు. భగవద్గీత, క్షేత్ర మహత్యం నిత్య పారాయణం చేస్తారు. ఆలయాల్లో ఏ పూజా కార్యక్రమం ఎప్పుడు నిర్వహించాలో నిర్ణయించేది ఆస్థాన పురోహితులే. నెలసరి ఉత్సవాల తిథులు నిర్ణయించే వైదిక కమిటీలో వీరు సభ్యులు. అర్చకులు : స్వామివారికి నిత్య పూజలతోపాటు ఆర్జితసేవలు నిర్వహించడంలో కీలక పాత్ర పోషిస్తారు. ఆలయంలో జరిగే బ్రహ్మోత్సవాలు, అధ్యయనోత్సవాల్లో వీరిదే ప్రధాన భూమిక. **స్థానాచార్యుల ప్రాధాన్యత** : అన్ని వైదిక విభాగాలకు స్థానాచార్యులు ఆచార్య స్థానంగా, గురుస్థానంగా నిలుస్తారు. ఆలయంలో జరిగే అన్ని ఉత్సవాల్లో మార్పులు, చేర్పుల్లో వారి అంగీకారం కీలకం.

**వేదపండితులు** : భద్రాచలంలోని అధర్వణ, సామ, రుగ్వేద, యజుర్వేద పండితులు ప్రతీ రోజు వేద పారాయణం చేస్తారు. అలాగే ఆలయంలో అర్చకత్వ బాధ్యతలు నిర్వర్తించే వారి పిల్లలకు మంత్రాలు సుస్వరంగా నేర్పిస్తారు. ప్రతీ రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంత పారాయణం చేశారో ఆ భాగాన్ని స్వామి వారికి రాత్రి నిర్వహించే దర్బారు సేవా సమయంలో విన్నవిస్తారు. దానికే అవధారయ అని పేరు. అలాగే ఆలయంలో లోపాలు సరిదిద్దడానికే ఆశీర్వచనం ప్రతి నిత్యం నిర్వహిస్తుంటారు. దీనిద్వారా సకల దోషాలు పోతాయని నమ్మకం. అన్నింటి కంటే ముఖ్యంగా రాష్ట్రపతి, ప్రధానమంత్రి, గవర్నర్, ముఖ్యమంత్రి లాంటి వీవీఐపీలకు ఆశీర్వచనం చేయాలంటే అర్హత కేవలం వేద పండితులకే ఉంటుంది. విశేషమైన రోజుల్లో వేదపండితులు వేదపారాయణం నిర్వహించడంతో పాటు స్వామివారికి అభిషేకాలు నిర్వహించే సమయంలో పాల్గొని ఆలయ విశిష్టత, ప్రాశస్త్యం భక్తులకు అర్థమయ్యే రీతిలో వివరిస్తారు.

# 25 ఏళ్లలో బంగారం Vs స్టాక్ మార్కెట్స్: ఎందులో లాభాలెక్కువ వచ్చాయ్..?



**హైదరాబాద్ పెన్ పవర్:**చాలా మంది పెట్టుబడిదారులు దీర్ఘకాలంలో ఎలాంటి అసెట్ క్లాస్ లో ఇన్వెస్ట్ చేస్తే ఎక్కువ రాబడిని అందుకుంటారనే విషయంపై రీసెర్చ్ చేస్తుంటారు. ఎందుకంటే ఈక్విటీ మార్కెట్లలో ఎల్లప్పుడూ బుల్ జోరు లేదా ఎల్లప్పుడూ బేర్స్ పంజా ఉండదు. ఇందులో ఒక సైకిల్ ప్రకారం మార్కెట్లు అనేక ప్రపంచ అంశాలకు అనుగుణంగా రియాక్ట్ అవుతుంటాయి. కానీ చాలా మందికి మాత్రం సేఫ్ హెవెన్ గోల్డ్ అంటారు కథ మరి దానికంటే స్టాక్ మార్కెట్లలోనే ఎక్కువ రాబడిని పొందవచ్చా అనే డౌట్ ఉంటుంది. అయితే గడచిన 25 ఏళ్ల రాబడుల డేటాను పరిశీలిస్తే ఈ అంశంపై పెట్టుబడిదారులకు ఒక క్లారిటీ తప్పక వస్తుంది. ముందుగా గోల్డ్, నిఫ్టీ లార్జ్ క్యాప్, బాండ్స్ మధ్య ఎందులో పెట్టుబడులు గడచిన కాలంలో ఇన్వెస్టర్లకు మంచి రాబడులను తెచ్చిపెట్టాయనే విషయంపై ఆధారాలతో సహా ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ జెరోధా సీఈవో నితిన్ కామత్ మాట్లాడారు. జెరోధా సీఈవో నితిన్ కామత్ ఈ క్రమంలో నిఫ్టీ-50 సూచీతో పోలిస్తే బంగారం 24 ఏళ్ల పనితీరును పరిశీలించారు. పెట్టుబడిదారులకు రాబడిలో వచ్చిన గణనీయమైన వ్యత్యాసాన్ని వెల్లడించారు. 2000 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు గోల్డ్ 2వేల 024 శాతం రాబడిని అందించగా.. నిఫ్టీ సూచీ మాత్రం వెయ్యి 470 శాతం రాబడిని మాత్రమే అందించగలిగిందని ఇందులో తేలింది. ముఖ్యంగా కరోనా, ఆర్థిక మాంద్యం వంటి అనిశ్చితి సమయాల్లో పసిడి సుస్థిరమైన రాబడిని అందించింది. పైగా గోల్డ్ స్థిరమైన రాబడులతో పెట్టుబడిదారుల సంపదను పెంచింది. రాబడుల చరిత్రను పరిశీలిస్తే ఆర్థిక ఒత్తిళ్ల సమయంలో నిఫ్టీ 50 గణనీయమైన క్షీణతలను ఎదుర్కొన్నప్పటికీ.. గోల్డ్ మాత్రం స్థిరమైన పెరుగుదలను కొనసాగించిందని, పెట్టుబడిదారులకు అస్థిరతకు వ్యతిరేకంగా నమ్మకమైన హెడ్జ్‌ను అందిస్తుందని ఇందులో వెల్లడైంది. 2024లో నిఫ్టీ లార్జ్ క్యాప్ కేవలం 19 శాతం రాబడిని అందించగా.. గోల్డ్ 25 శాతం రాబడితో ముందు వరుసలో నిలిచింది. అలాగే 2025 నుంచి పరిశీలిస్తే బంగారం పెట్టుబడిదారులకు సగటున 20 శాతం వార్షికంగా రాబడిని అందించింది. ప్రస్తుత కాలంలో చాలా మంది ఇన్వెస్టర్లు భౌతికంగా బంగారాన్ని కొనుగోలు చేయటానికి బదులుగా.. డిజిటల్ గోల్డ్ స్కీమ్స్, గోల్డ్ ఈటీఎఫ్ వంటి ప్రత్యామ్నాయాల్లో సులువుగా పెట్టుబడులు పెడుతూ వాటిని నిర్వహిస్తున్నారు. అయితే తాము సరైన సమయంలో గోల్డ్ ఈటీఎఫ్ లాంచ్ చేసినట్లు జెరోధా సీఈవో వెల్లడించారు. ఇన్వెస్టర్లు ప్రస్తుత కాలంలో బంగారంపై అవగాహన పొందటానికి గోల్డ్ ఈటీఎఫ్స్ ఉత్తమ మార్గమని అన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబును కలిసిన బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్

## మల్కాజ్‌గిరి పార్లమెంటు పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి

## తాగునీటి సరఫరా, రోడ్లు సరిగ్గా లేవని మంత్రి దృష్టికి తెచ్చిన ఎంపీ

## హైడ్రా పేరిట డబ్బులు వసూలు చేస్తున్న వారిపై దృష్టి సారించాలని విజ్ఞప్తి




**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుతో మల్కాజ్‌గిరి లోక్‌సభ నియోజకవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ సమావేశమయ్యారు. తన పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని సమస్యలను పరిష్కరించాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి అయిన శ్రీధర్ బాబును ఆయన కోరారు. నియోజకవర్గంలో తాగునీటి సరఫరా సరిగా లేదని, రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, చెరువులు మురికి కూపాలుగా మారాయని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు .అలాగే, హైడ్రా పేరిట డబ్బులు వసూలు చేస్తున్న బ్లాక్‌మెయిలర్లపై దృష్టి సారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. చిన్న దేవాలయాలను కూడా దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకురావడంతో పలు ఇబ్బందులు తలెత్తుతున్నాయని వెల్లడించారు. నగరానికి నలువైపులా డంప్ యార్డులు ఉండాలని కోరారు. నగరంలోని చెత్తనంతటినీ బాలాజీనగర్ పంపిస్తే అక్కడి ప్రజల ఆరోగ్యంపై దుష్ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించాలని ఆయన కోరారు.

# ఇద్దరు రౌడీషీటర్లను నగర బహిష్కరణ చేసిన రాచకొండ సీపీ




**హైదరాబాద్ పెన్ పవర్:**రిపీటెడ్ నేరాలకు పాల్పడుతున్న రాచకొండ కమిషనరేట్ పరిధిలోని ఇద్దరు రౌడీషీటర్లను నగర బహిష్కరణ చేశారు సీపీ సుదీర్ బాబు. నల్గొండకు చెందిన నలప రాజు రాజేష్ అలియాస్ మెంటల్ రాజేష్, మీర్ పేటకు చెందిన సురేందర్ అలియాస్ సూరిని నగర బహిష్కరణ చేస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. మెంటల్ రాజేష్ మీద 33 కేసులు ఇందులో 4 మర్డర్లు.. మీర్ పేట్ కు చెందిన సూరిపై 21 కేసులు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఇద్దరు నేరస్థులను సెక్షన్ 261 సిటీ యాక్ట్ ప్రకారం నగర బహిష్కరణ చేస్తున్నట్టు చెప్పారు. నేరస్థులకు నగరంలో చోటు లేదన్నారు సీపీ సుధీర్ బాబు. క్రిమినల్స్ ను ఎవర్నీ వదిలిపెట్టబోమని చెప్పారు.

# డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలి




**జగిత్యాల, పెన్ పవర్:**సమానత్వం,సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన డా. బాబు జగ్జీవన్ రామ్ జీవితం ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు .శనివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మంచినీళ్ల భావి
చౌరాస్తా సమీపంలో నిర్వహించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అల్లూరి లక్ష్మణ్ కుమార్,అడిషనల్ కలెక్టర్ బిఎస్. లత, వివిధ శాఖ అధికారులు, పురప్రముఖులు,దళిత సంఘాల నాయకులు ఆయన విగ్రహానికి పూలమలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమర యోధుడిగా మాత్రమే కాకుండా, స్వాతంత్ర్యం అనంతర భారత నిర్మాణంలో అపూర్వమైన సేవలు అందించిన అందించిన మహనీయుడని అన్నారు.1908 ఏప్రిల్ 5 న జన్మించిన ఆయన, స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని, అనంతరం దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడిగా నిలిచారని తెలిపారు. ఆయన అత్యంత కాలం కేబినెట్ మంత్రిగా కొనసాగిన ఘనత గల నేత మాత్రమే కాకుండా, భారత మాజీ ఉప ప్రధాన మంత్రిగా,కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ మంత్రిగా, రక్షణ మంత్రిగా వివిధ కీలక బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. వ్యవసాయ మంత్రిగా పనిచేసి గ్రీన్ రివల్యూషన్‌ను సమర్ధవంతంగా అమలు చేసి దేశాన్ని ఆహార ధాన్యాల పరంగా స్వయం సమృద్ధిగా మార్చిన వారని పేర్కొన్నారు.రక్షణ మంత్రిగా ఇండో-పాక్ యుద్ధ సమయంలో భారతదేశానికి విజయాన్ని సాధించిపెట్టడంలో ఆయన నాయకత్వం విశేషమని, బంగ్లాదేశ్ స్వాతంత్ర్యంలో ఆయన పాత్రను మరువలేమని అన్నారు. సామాజిక విప్లవానికి ఆయన చేసిన కృషి అపూర్వమని, డా.బి.ఆర్.అంబేద్కర్ గారి తీరునే ఆయన కూడా అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడారని తెలిపారు. అంటరానితనాన్ని నిర్మూలించేందుకు చేసిన కృషి సమాజానికి దిశానిర్దేశకంగా నిలిచాయని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం అహర్నిశలు శ్రమించిన నేతగా బాబు జగ్జీవన్ రామ్ భారత చరిత్రలో నిలిచిపోయారని అభిప్రాయపడ్డారు.
నేటి యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలని, ఆయన ఆదర్శాలను అనుసరించాలని ఆయన అన్నారు.అనంతరం
జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్. లత మాట్లాడుతూ ఆయన జీవితంలో అంటరానితనం పరిస్థితుల నుంచి ఉప ప్రధాని పదవి వరకు అనేక అంశాలను చూశారని తెలిపారు.
చిన్నతనంలో పాఠశాలలో అంటరానితనం సమస్యతో అనేక బాధలు అనుభవించారని, 29 ఏళ్ళ వయస్సులో శాసన మండలి సభ్యునిగా, 1937 లో ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చి బీహార్ అసెంబ్లీకి ఎన్నికయ్యారని తెలిపారు.1946లో తాత్కాలిక ప్రభుత్వంలో మంత్రి గా పని చేశారని, స్వాతంత్ర్య వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వంలో 30 సంవత్సరాల పాటు వివిధ మంత్రిత్వ శాఖలలో పని చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి,మాజీ మున్సిపల్ కమిషనర్ విజయలక్ష్మి, ఆర్డీవో మధుసూదన్, డిఎస్పి రఘు చందర్,మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ, వివిధ శాఖ అధికారులు , జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి రాజ్ కుమార్,ఎస్సీ, బీసీ, ఎస్టీ సంఘ,వివిధ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు,ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


**సమానత్వ ఉద్యమానికి నిలువెత్తు ఉదాహరణ జగ్జీవన్ రామ్::**

స్వాతంత్ర్య సమరయోధులు,సంఘ సంస్కర్త, సమానత్వ ఉద్యమానికి నిలువెత్తు ఉదాహరణగా నిలిచిన గొప్ప నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ కొనియాడారు.. శనివారం భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సామాజిక అసమానతలకు ఎదురు చెప్పుతూ, అణగారిన వర్గాల అభ్యుదయానికి పాటుపడిన సంఘసంస్కర్త అని విద్య, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాల్లో కీలకంగా సేవలందించిన జగ్జీవన్ రామ్ గ భారత సమాజ నిర్మాణంలో తనదైన ముద్ర వేశారన్నారు. మనం కూడా ఆయన ఆశయాలను స్మరించుకుంటూ, సమానత్వం, సోదరత్వం కలిగిన సమాజ నిర్మాణం కోసం ప్రయత్నించాలిని ఎస్పీ అన్నారు. ఆ మహనీయులను స్మరిస్తూ.. మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమర యోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.
ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ డిఎస్పి సురేష్ ,డీసీఆర్బీ,ఐటి కోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరీఫ్ అలీ ఖాన్, రఫీక్ ఖాన్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్,వేణు,ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు..

**సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతి**

తెలంగాణ ఆల్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో భారత 4వ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను నిర్వహించారు.శనివారం సంఘ జిల్లా కార్యాలయంలో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం 9 మంది నిరుపేదలకు గొడుగులు,పాదరక్షలు హరి అశోక్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ 1991 లో భారత ప్రభుత్వం తపాల బిళ్ళ మీద బాబూ జగ్జీవన్ రామ్ ఫోటో పెట్టి గౌరవించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, జిల్లా ఉపాధ్యక్షులు పి.సి.హన్మంత్ రెడ్డి,ఎం.డి.యాకూబ్,ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల అశోక్ రావు,సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, డిప్యూటీ తహశీల్దార్ రాజేందర్ రావు,నాయకులు ఎండి.ఇక్బాల్,
యాకూబ్ హుస్సేన్,సింగం గంగాధర్,పుప్పాల నర్సింగరావు, కస్తూరి శ్రీ మంజరి,గంగం జలజ,సింగం పద్మ,జిల్లా,డివిజన్,మండల,గ్రామ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గుండె ఆపరేషన్లు చేసిన ఫేక్ డాక్టర్.. వారం రోజుల్లో ఏడుగురిని చంపిండు



**హైదరాబాద్ పెన్ పవర్:**నకిలీ డాక్టర్లు ఈ మధ్య ఎక్కువవుతున్నారు. ఆస్పత్రులు పెట్టి ఆపరేషన్లు చేస్తూ రోగుల ప్రాణాల తీస్తున్నారు. లేటెస్ట్ గా ఉత్తరప్రదేశ్ లో ఓ కేటుగాడు కార్డియాలజిస్ట్ అవతారం ఎత్తి ఏకంగా పలువురికి గుండె ఆపరేషన్లు చేశాడు. ఇతగాడు ఆపరేషన్లు చేసిన వాళ్లలో వారం రోజుల్లోనే ఏడుగురు ప్రాణాలు కోల్పోవడంతో అసలు భాగోతం బయటపడింది. అసలేం జరిగిందంటే.. మధ్యప్రదేశ్‌లోని దామో నగరంలోని ఒక ప్రైవేట్ మిషనరీ ఆసుపత్రిలో బ్రిటిష్ వైద్యుడు ఎన్ జాన్ కెమ్ కార్డియాలజిస్ట్ అని చెప్పుకుంటూ ట్రీట్ మెంట్ చేస్తున్నాడు. రోగులకు గుండె శస్త్రచికిత్సలు చేస్తున్నాడు. అతని దగ్గర గుండె ఆపరేషన్ చేసుకున్న ఏడుగురు వారం రోజుల్లోనే ప్రాణాలు కోల్పోయారని ఫిర్యాదులు వచ్చాయి. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి డాక్టర్ ను అదుపులోకి తీసుకుని విచారించారు. అయితే అతను అసలు డాక్టర్ కాదనే విషయాన్ని గుర్తించారు. నిందితుడి అసలు పేరు నరేంద్ర విక్రమాదిత్య యాదవ్ అని పోలీసులు చెప్పారు. అతను బ్రిటిష్ వైద్యుడు ఎన్ జాన్ కెమ్ పేరుతో కార్డియాలజిస్ట్ అని చెప్పుకుంటూ క్రైస్తవ మిషనరీ ఆసుపత్రిలో ఉద్యోగంలో చేరాడని తెలిపారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యురాలు ప్రియాంక కనూంగో తెలిపిన వివరా ప్రకారం.. నిందితుడు నరేంద్ర యాదవ్ ప్రైవేట్ మిషనరీ ఆసుపత్రిలో చేసిన ఆపరేషన్లకు ఆయుష్మాన్ భారత్ పథకం కింద ప్రభుత్వం నుంచి డబ్బులు తీసుకున్నట్లు గుర్తించాం. నిందితుడు బ్రిటీష్ డాక్టర్ ఎన్ జాన్ కెమ్ పేరుతో ఫేక్ డాక్యుమెంట్లతో డాక్టర్ గా ట్రీట్ మెంట్ చేస్తున్నాడు. యాదవ్ పై హైదరాబాద్‌లోనూ పలు కేసులు నమోదయ్యాయి. .మృతులు ఏడుగురి చెబుతున్నప్పటికీ ఈ సంఖ్య ఎక్కువగా ఉండొచ్చు. ప్రస్తుతం దర్యాప్తు జరుగుతోంది అని ప్రియాంక కనూంగో తెలిపారు.

# హైదరాబాద్‌లో ఆత్మహత్యకు పాల్పడిన ఆదాయపు పన్ను శాఖ ఇన్‌స్పెక్టర్ జయలక్ష్మి

- **సికింద్రాబాద్ సీజీవో టవర్స్ ఎనిమిదో అంతస్తు నుంచి దూకి బలవన్మరణం**
- **పోలీసులకు సమాచారం అందించిన సెక్యూరిటీ సిబ్బంది**
- **క్లూస్ టీమ్ ద్వారా వివరాలు సేకరించిన పోలీసులు**



హైదరాబాద్ నగరంలో ఆదాయపు పన్ను శాఖలో ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న జయలక్ష్మి ఆత్మహత్యకు పాల్పడ్డారు. సికింద్రాబాద్‌లోని సీజీవో టవర్స్ ఎనిమిదవ అంతస్తు నుంచి కిందకు దూకి ఆమె బలవన్మరణం చెందారు. వెంటనే అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది గాంధీ నగర్ పోలీసులకు ఈ విషయాన్ని తెలియజేశారు.ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, క్లూస్ టీమ్ ద్వారా వివరాలు సేకరించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమికంగా అనారోగ్య కారణాల వల్ల ఆమె ఆత్మహత్య చేసుకుని ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అవినీతికి పాల్పడ్డవారిని ఉపేక్షించేది లేదు

**జగిత్యాల: పెన్ పవర్:** జిల్లాలోని బుగ్గారం గ్రామ పంచాయితీలో జరిగిన అవినీతి ని కాంగ్రెస్ పార్టీ సహించదని బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్ స్పష్టం చేశారు. బుగ్గారంలో సుభాష్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా సుభాష్ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బుగ్గారం సర్పంచ్ అవినీతికి పాల్పడ్డారని జిల్లా కలెక్టర్, లోకాయుక్త, విజిలెన్స్ అధికారులకు పిర్యాదులు చేసినప్పటికీ, అధికారులు విచారణ చేసి ఉన్నతధికారులకు నివేదిక అందజేసినప్పటికి సర్పంచ్ కు స్థానిక అధికారులు సహకరిస్తూ చర్యలు తీసుకోవడం లేదని పలు మార్లు టీజేఎస్ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి పిర్యాదులు చేసిన మాట వాస్తవమేనని తెలిపారు. ఇట్టి విషయంపై అధికారులు లోతుగా విచారణ జరపడమే కాకుండా అవినీతి జరిగిందని రుజువైన అధికారుల నివేదికలను పరిశీలించి అవినీతికి పాల్పడినట్లు రుజువైతే ఎంతటి వారైనా క్షమించేదిలేదని సుభాష్ ఉన్నతధికారులను విజ్ఞప్తి చేశారు. అవినీతి జరిగితే కాంగ్రెస్ ఎవరిని ఉపేక్షించదని, ఉన్నత అధికారులు చూస్తూ ఊరుకోరని చెబుతూ ఇందులో రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి జీవన్ రెడ్డి లను బాధ్యత వహించాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి మాట్లాడడాన్ని ఖండిస్తున్నామని సుభాష్ తెలిపారు. ప్రభుత్వ విప్, మాజీ మంత్రి లపై గంగారెడ్డి చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలని దోషులకు శిక్ష పడేలా కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తుందని సుభాష్ అన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం..

**జగిత్యాల, పెన్ పవర్:-** ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తొలి దళిత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి -లక్ష్మణ్ అన్నారు. శనివారం బాబూ జగ్జీవన్‌రామ్ 118వ జయంతి సందర్భంగా పత్రిక ప్రకటన విడుదల చేసి ఆయన సేవలను తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ స్మరించుకొన్నారు. అత్యంత పేదరికంలో జన్మించిన బాబూ జగ్జీవన్‌రామ్ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని తెలిపారు. ప్రజల కోసం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కోసం జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడని , ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన మార్గం ఎప్పటికీ ఆచరణీయమని , మంచి జాతీయ నాయకుడుగా, పార్లమెంట్ సభ్యులుగా, కేంద్ర మంత్రిగా అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఆయన తన రాజకీయ జీవితంలో ఎనలేని సేవలు అందించారని, ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేసారని తెలిపారు.

# 30 కోట్ల మంది మైనార్టీల పట్ల తమది కపట ప్రేమేనని నిరూపించుకున్న ఎన్నికల గాంధీలు

**హైదరాబాద్ పెన్ పవర్:**

దేశంలోని 30 కోట్ల మంది మైనార్టీలపై తమది కపట ప్రేమేనని ఎన్నికల గాంధీలు నిరూపించుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. శనివారం తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడారు. అత్యంత కీలకమైన వక్ఫ్ చట్టసవరణ బిల్లుపై లోక్ సభలో చర్చ సందర్భంగా మాట్లాడకుండా ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఖామోష్ అయ్యారని.. ప్రియాంకా గాంధీ అసలే సభకే హాజరు కాకుండా దుమ్మా కొట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ వక్ఫ్ బిల్లు సందర్భంగా లోక్ సభలో వెన్ను చూపారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలిద్దరికీ మైనార్టీలు, ముస్లింల సంక్షేమం, సమస్యలంటే పట్టవని రూఢీ అయ్యిందన్నారు. దేశవ్యాప్తంగా మైనారిటీల హక్కులను కాలరాసే కీలకమైన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడకపోవడం దారుణమన్నారు. అత్యధిక మంది మైనార్టీ ఓటర్లకు ఎంపీగా ఉన్న ప్రియాంకా గాంధీ సభకే హాజరు కాకపోవడం మరింత దారుణమన్నారు. చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతూ తననుతానే రాజ్యాంగ రక్షకుడిగా ప్రచారం చేసుకుంటున్న రాహుల్ గాంధీ లోక్ సభ సాక్షిగా రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుంటే మౌనంగా ఉండటం వెనుక కారణాలమేటో



బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి, ఎన్నికల గాంధీలకు ఓట్ల సమయంలోనే మైనార్టీలు గుర్తుకొస్తారా అని నిలదీశారు. టోపీలు పెట్టుకొని ఓట్లడిగి గద్దెనెక్కిన తర్వాత మైనార్టీలను నిండా ముంచడమే కాంగ్రెస్ నైజమని తేలిపోయిందన్నారు. దేశంలో మైనార్టీల హక్కులను కాపాడాది కాంగ్రెస్ పార్టీయేనని రాహుల్ గాంధీ ప్రగ్భలాలు పలుకుతూ ఉంటారని.. వక్ఫ్ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన ఎటు వెళ్లారు.. ఎందుకు సభలో మైనార్టీల పక్షాన గొంతు విప్పలేదో చెప్పాలన్నారు. ఇద్దరు గాంధీలు లోక్ సభ సభ్యులుగా ఉండి మైనార్టీల తరపున వక్ఫ్ బిల్లుపై మాట్లాడలేదంటే ఇది ముస్లింలను నట్టేట ముంచడం కాదా అని ప్రశ్నించారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ మొదటి నుంచి ఒకే స్టాండ్ తో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల గాంధీల మాదిరి తాము ముస్లింలు, మైనార్టీలకు ద్రోహం చేయలేదన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టసవరణ బిల్లును రాజ్యసభలో బీఆర్ఎస్ వ్యతిరేకించిందన్నారు. మైనార్టీలకు అండగా నిలవాల్సిన సమయంలో రాహుల్ గాంధీ వెన్ను చూపించారని.. కీలకమైన సమయంలో కాడి పడేసిన ప్రధాన ప్రతిపక్షనేత రేపు మైనార్టీలు, ముస్లింలకు ఎలా అండగా నిలుస్తారని నిలదీశారు.

# టన్నెల్ వెంటిలేషన్ పనులు కొనసాగింపు

**మట్టి తవ్వకాలు వేగవంతం..**

**డి వాటరింగ్ ప్రక్రియ కొనసాగింపు..**

**ఎస్ ఎల్ బి సి, టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి**

**హైదరాబాద్ పెన్ పవర్:** శనివారం ఎస్ ఎల్ బి సి, టన్నెల్ ఇన్లెట్ 1 ఆఫీస్ వద్ద సొరంగం లో కొనసాగుతున్న సహాయక చర్యలపై సహాయక బృందాల ఉన్నతాధికారులతో కలిసి సహాయక చర్యలను ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి పర్యవేక్షించారు. అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం దోమలపెంట గ్రామంలో గల ఎల్ ఎల్ బీసీ సొరంగంలో జరిగిన ప్రమాదంలో చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు చేపడుతున్న సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు, సహాయక చర్యలకు ఆటంకంగా ఉన్న అన్ని పరిస్థితులను అధిగమిస్తూ,నిరంతరాయంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన సహాయక బృందాలు పూర్తిస్థాయిలో నిర్విఘ్నంగా సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. టన్నెల్ లోపల స్టీల్ తొలగింపు పనులు, మట్టి తవ్వకాలు, ఊట నీటిని బయటకు తరలించే ప్రక్రియ, కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టి నీ టన్నెల్ బయటకు చేరవేసే ప్రక్రియ, సమాంతరంగా జరుగుతున్నట్లు సహాయక బృందాలు పూర్తిస్థాయిలో సమన్వయంతో సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఊవి అధికారులు, నీటి పారుదల శాఖ అధికారులు నిరంతరం టన్నెల్ ప్రమాద ప్రదేశం వద్ద పరిస్థితులను గమనిస్తూ,సహాయక బృందాల ఉన్నతాధికారులకు తగిన సూచనలు, సలహాలు ఇస్తున్నట్లు తెలిపారు. శనివారం ఉదయం మట్టి తవ్వకాలకు అనుగుణంగా వెంటిలేషన్ ప్రక్రియను ముందుకు కొనసాగిస్తున్నట్లు, వివరించారు .ఈ సమావేశంలో, ఆర్మీ అధికారులు వికాస్ సింగ్, విజయ్ కుమార్, జేపీ కంపెనీ సీనియర్ ప్రాజెక్టు ఇంజనీర్ సంజయ్ కుమార్ సింగ్, సింగరేణి మైన్స్ రిస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, ఎస్ డి ఆర్ ఎఫ్ అధికారి గిరిధర్ రెడ్డి, హైడ్రా అధికారి దక్షిణ మధ్య రైల్వే అధికారి రవీంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ పీఎస్ ప్రంగణంలో భారీ అగ్ని ప్రమాదం

**హైదరాబాద్ పెన్ పవర్:** కోదాడ పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. వివిధ నేరాల్లో పట్టుబడిన వాహనాలు అగ్నికి ఆహుతి అయ్యాయి. చెత్తను కాల్చేందుకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. గాలి వాటానికి వాహనాలకు నిప్పు రవ్వలు అంటుకున్నాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలు అదుపు చేసారు.

## అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు పూర్తి సహాయాన్ని అందిస్తాం

**టీడీపీ బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి**

**హైదరాబాద్ పెన్ పవర్:** బద్వేల్ నియోజకవర్గంలో కురిసిన అకాల వర్షాల కారణంగా పలు చోట్ల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, దీంతో రైతులు భారీ నష్టాన్ని ఎదుర్కొన్నారని తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ధైర్యంగా ఉండాలని, కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోరే ప్రభుత్వమని, రైతుల కోసం ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరపున నష్టపరిహారం అందించి వారిని ఆదుకుంటామని తెలిపారు. ఇప్పటికే నష్టంపై అంచనాలు సిద్ధం చేయాలని అధికారులను సైతం ఆదేశించినట్లు పేర్కొన్నారు. మరియు ఈ విషయంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు అచ్చం నాయుడుతో మాట్లాడడం జరిగింది త్వరలోనే రైతులకు న్యాయం చేయాలని కోరడమైనది.

# గంజాయి విక్రయదారుల ముఠా అరెస్ట్

**కాలేజీ యువకులు విద్యార్థులు టార్గెట్గా గంజాయి విక్రయం**

**నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు**



**హైదరాబాద్, ఏప్రిల్ 5, పెన్ పవర్:** గంజాయి విక్రయించిన సేవించిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అడిషనల్ ఎస్పీ రవికుమార్ హెచ్చరించారు. శనివారం మంగళగిరి గ్రామీణ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి గుంటూరు అర్బన్ అదనపు ఎస్పీ రవికుమార్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి విక్రయిస్తున్న నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఆయన తెలిపారు. మరో ఇద్దరూ పరారీలో ఉన్నట్లు చెప్పారు. త్వరలో వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని అడిషనల్ ఎస్పీ రవికుమార్ అన్నారు. 1.2 కేజీల గంజాయి, ఎండిఎంఏ సింథటిక్ డ్రగ్ 8.71 గ్రాములను వారి వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. పట్టుబడిన సరుకు మొత్తం విలువ 1,10,000 వరకు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. నిందితుల వద్ద నుంచి ఒక కెటిఎమ్ బైకు ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు .ఎవరైనా గంజాయి విక్రయించిన సేవించిన చట్ట ప్రకారంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించారు.కేసు దర్యాప్తులో పాల్గొని నిందితులను చాకచక్యంగా పట్టుకున్న మంగళగిరి గ్రామీణ సీఐ శ్రీనివాసరావు, గ్రామీణ ఎస్ఐ చిరుమామిళ్ల వెంకట్ లను, ఎస్పీ అభినందించారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో హెడ్ కానిస్టేబుల్ శ్యామ్ కుమార్, శేఖర్, చలమారావు, సాగర బాబు పాల్గొన్నారు.

## భద్రాది కొత్తగూడెం జిల్లాలో 86 మంది మావోయిస్టులు లొంగుబాటు

**భద్రాది పెన్ పవర్:** భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ హెడ్ క్వార్టర్స్లో ఆపరేషన్ చేయూత కార్యక్రమంలో భాగంగా మల్టీ జోన్-1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి ఎదుట 86 మంది మావోయిస్టు దళ సభ్యులు ఈరోజు లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టు లు బీజాపూర్ జిల్లా, సుఖ్మ జిల్లా సభ్యులుగా తెలిసింది, మావోయిస్టు పార్టీ పేరుతో బలవంతపు వసూళ్లు అపాలని పోలీసు లు నిర్ణయించారు.. ఆది వాసీ ప్రాంతాల అభివృద్ధికి మావోయిస్టులు అడ్డంకిగా మారారు.దీంతో పోలీసులు స్పెషల్ ఆపరేషన్ తలపెట్టారు. ఈ నేపథ్యంలో గత నాలుగు నెలల్లో భారీ ఎత్తున మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు.లొంగిపోయిన మావోయిస్టుల్లో 20 మంది మహిళలు, 66 మం ది,పురుషులు ఉన్నారు.గత నాలుగు నెలల్లో జిల్లా వ్యాప్తంగా 66 మంది మావో యిస్టులు అరెస్ట్ అయ్యారు. 203 మంది లొంగిపోయా రు. లొంగిపోయిన ప్రతి మావోయిస్టుకు 25 వేల రూపాయల చెక్కును ఐజీ అందజేశారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ములుగు జిల్లా ఎస్పీ శబరీష్, పలు వురు పోలీస్ అధికారులు ఉన్నారు. అజ్ఞాతాన్ని వీడం డి.. జనజీవన స్రవంతిలో కలవండి.

# సెంట్రల్ వర్శిటీని ఫ్యూచర్ సిటీకి తరలింపు

**హైదరాబాద్, ఏప్రిల్ 5, పెన్ పవర్:** కంచ గచ్చిబౌలిలోని నాలుగు వందల ఎకరాలను వేలం వేయాలనుకున్న ప్రయత్నాలపై తీవ్ర ఆటంకాలు ఏర్పడుతూండటంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయాల దిశగా ఆలోచిస్తోంది. వర్శిటీ స్థలాలు, కంచ గచ్చిబౌలి స్థలాల్లో జింకలు, నెమళ్లు వంటి వన్య ప్రాణాలు ఉన్నట్లుగా తేలడంతో ఆ భూముల అమ్మకంపై వెనక్కి తగ్గాలని భావిస్తున్నారు. ఇప్పటికే సుప్రీంకోర్టు సూచనలతో ఓ కమిటీని నియమించారు. భట్టి విక్రమార్క్, శ్రీధర్ బాబు కూడా అందులో సభ్యులుగా ఉన్నారు. ఈ సంప్రదింపుల కమిటీ.. తన నివేదికను, పూర్తి సమాచారాన్ని కోర్టుకు సమర్పిస్తుంది. అయితే ఇప్పటి వరకూ జరిగిన పరిణామాలను బట్టి చూస్తే.. భూముల అమ్మకం అంత తేలిక కాదని అనుకోవచ్చు. అందుకే ప్లాన్ మార్చి.. అతి పెద్ద ఎకో పార్కు ను నిర్మించాలని నిర్ణయించే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.కంచ గచ్చిబౌలిలోని నాలుగు వందల ఎకరాలతో పాటు యూనివర్శిటీ ఆఫ్ హైదరాబాద్కు చెందిన రెండు వేల ఎకరాల్లో వన్య ప్రాణులు ఉన్నాయి. నెమ్మళ్లు, జింకలు ఆవాసంగా మార్చుకున్నాయని వీడియోలు వెలుగులోకి వచ్చాయి. విద్యార్థులు కూడా యూనివర్శిటీలోకి జింకలు వస్తున్నాయని చెబుతున్నారు. యూనివర్శిటీ ఏర్పాటు చేసినప్పుడు వేల ఎకరాలను కేటాయించారు. అప్పట్లో అదంతా నిర్మానుష్యమైన ప్రాంతం. కానీ గత మూడు దశాబ్దాల్లో ఆ ప్రాంతం అంతా ఊహించని రీతిలో అభివృద్ధి చెందింది. చుట్టూ కాంక్రీట్ అరణ్యం నిర్మితమయింది. సెంట్రల్ వర్శిటీని అక్కడి నుంచి ఫ్యూచర్ సిటీకి తరలించాలని ప్రభుత్వం ప్రాథమికంగా ఓ అంచనాకు వచ్చినట్లుగా ప్రచారం జరుగుతోంది. అక్కడ వంద ఎకరాలను కేటాయించాలని అనుకుంటున్నారు. సెంట్రల్ వర్శిటీని ఇక్కడి నుంచి తరలించడం వ్యయప్రయాసలతో కూడుకున్నదే అయినా లంగ్ స్పేస్ కోసం.. ఎకో పార్క్ కోసం ఆ మాత్రం ఖర్చు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని భావిస్తున్నారు. ఫ్యూచర్ సిటీలో వంద ఎకరాలను సెంట్రల్ వర్శిటీకి కేటాయించి.. భవనాల నిర్మాణం కోసం రూ. వెయ్యి కోట్లు ఇచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమయ్యే అవకాశాలు ఉన్నాయని విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. సెంట్రల్ వర్శిటీని తరలించి.. కంచె గచ్చిబౌలి భూముల్ని కూడా కలిపేసి అతి పెద్ద ఎకోపార్క్ నిర్మిస్తే పట్టణాల్లో ఉన్న వాటిల్లో అది ప్రపంచం లోనే అతి పెద్ద ఎకో పార్క్ అవుతుందన్న అభిప్రాయం ఉంది. టూరిజం డెస్టినేషన్ అవుతుందని ..ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. అన్ని రకాల జంతు, జీవ జాతులకు ప్రత్యేకంగా ఇందులో పార్కులను ఏర్పాటు చేయవచ్చని భావిస్తున్నారు. ఈ ప్రతిపాదనలను ప్రజల ముందు ఉంచాలని భావిస్తున్నారు. ప్రజల్లో చర్చ పెట్టి వారి నుంచి సానుకూలత వస్తే ముందడుగు వేసే అవకాశాలు ఉన్నాయి.

# భారీగా లొంగిపోతున్న నక్సల్స్

**ఖమ్మం, ఏప్రిల్ 5, పెన్ పవర్:** మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. పెద్ద సంఖ్యలో మావోయిస్టులు మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి, పోలీసుల ఎదుట లొంగిపోయారు. భద్రాద్రి కొత్తగూడెం పోలీసుల ఎదుట 86 మంది మావోయిస్టులు ఒకేసారి లొంగిపోయారు. పోలీసు బెటాలియన్ ఆఫీసులో కొత్తగూడెం మల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో 86 మావోయిస్టులు లొంగిపోగా,. వీరిలో 20 మంది మహిళా మావోయిస్టులు ఉన్నారు. ఏసీఎం సభ్యులకు అయితే ఒక్కొక్కరికి రూ.4 లక్షల చొప్పుల అందిస్తాం. పార్టీ సభ్యులకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష చొప్పున అందిస్తామని స్పష్టం చేశారుమల్టీ జోన్-1 ఐజీ చంద్రశేఖర్రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తాజాగా సీపీఐ మావోయిస్టుకు చెందిన 86 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీరంతా ఛత్తీస్గఢ్ రాష్ట్రానికి చెందినవారు. తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న 'ఆపరేషన్ చేయూత' కార్యక్రమంలో భాగంగా మావోయిస్టులు లొంగిపోయారు. వీరికి తక్షణ సాయం కింద రూ. 25 వేలు అందజేయనున్నాం. ఆపరేషన్ చేయూతలో భాగంగా ఇప్పటివరకూ 224 మంది సరెండర్ అయ్యారు. వీరిలో ఇద్దరు డీవీసీఎంలు, 10 మంది ఏసీఎంలు, పీపీసీఎంలు, 25 మంది పార్టీ సభ్యులు, 74 మిలీషియా సభ్యులు, 23 ఆర్పీసీ సభ్యులు, 41 మంది డీకేఎంఎస్, ఏఎంఎస్ సభ్యులు, 31 సీఎన్ఎం సభ్యులు, 17 జీఆర్డీలు, ఒక కొరియర్ ఉన్నారు.లొంగిపోయిన వారిలో 66 మంది పురుషులు, 20 మంది మహిళా మావోయిస్టులు ఉన్నట్టు పోలీసులు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న 'ఆపరేషన్ చేయూత' కార్యక్రమంలో భాగంగా ఈ 86 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు ఐజీ పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి తక్షణ సాయం కింద డబ్బులు కూడా అందజేయనున్నట్లు ఆయన తెలిపారులొంగిపోయిన వారిలో ఏసీఎం సభ్యులకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షలు, పార్టీ సభ్యులకు ఒక్కొక్కరికి రూ. లక్ష, మిగతా సభ్యులకు రూ. 25 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం నుంచి వచ్చే పునరావాసంతో పాటు అన్ని ప్రోత్సాహకాలు కూడా అందేలా చూస్తామని వెల్లడించారు. మావోయిస్టుల లొంగుబాటులో కీలక పాత్ర పోషించిన కొత్తగూడెం, సీఆర్పీఎఫ్ పోలీసుల చొరవ అమోఘమని మల్టీజోన్-1 ఐజీ పీ. చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

**మార్చిలో 64 మంది మావోయిస్టులు లొంగుబాటు**

గత నెలలో 64 మంది మావోయిస్టు పార్టీ సభ్యులు లొంగిపోయారు. తాజాగా మరోసారి భారీ సంఖ్యలో మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసేందుకు రావడం శు భపరిణామం. మావోయిస్టు పార్టీ లక్ష్యాలు, సిద్ధాంతాలను వదిలిపెట్టి మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోతున్నారు. ఛత్తీస్ గఢ్ లో వరుస ఎన్ కౌంటర్లలో భారీగా మావోయిస్టులు చనిపోతున్నారు. దాంతో సరెండర్ అవుతున్న మావోయిస్టుల సంఖ్య భారీగా పెరుగుతోంది. దేశంలో యాంటీ మావోయిస్టు ఆపరేషన్ కొనసాగుతోంది. వచ్చే ఏడాది మార్చి నాటికి మావోయిస్టు రహిత దేశంగా భారత్ను తీర్చిదిద్దుతామని కేంద్ర హోం మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. దేశంలో మావోయిస్టు ప్రభావిత జిల్లాలు ఇటీవల 12 నుంచి 6కి తగ్గినట్లు ప్రకటించారు.

# పోలీస్ శాఖ చేపట్టిన ఆపరేషన్ చేయూతకు మంచి స్పందన

**హైదరాబాద్, ఏప్రిల్ 5, పెన్ పవర్:** పోలీస్ శాఖ చేపట్టిన ఆపరేషన్ చేయూతకు మంచి స్పందన వస్తోంది. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు లొంగిపోయారు. పోలీసు బెటాలియన్ కార్యాలయంలో మల్టీ జోన్-1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో 86 మంది మావోయిస్టులు లొంగిపోయారు. వీళ్లు బిజాపూర్, సుక్మా జిల్లా దళ సభ్యులుగా తెలుస్తోంది. ఆపరేషన్ చేయూత కింద లొంగిపోయిన మావోయిస్టులకు ఐజి రూ.25 వేల చెక్కులను అందించారు. లొంగిపోయిన వారిలో 66 మంది పురుషులు, 20 మంది మహిళలు ఉన్నారు.ఈ సందర్భంగా ఐజి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. అదివాసీల అభివృద్ధికి మావోయిస్టులు అడ్డుపడుతున్నారని.. కొందరు మావోయిస్టు పార్టీల పేరు చెప్పి.. డబ్బులు వసూళ్లు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇలాంటి పనులు ఆపేయాలని తెలిపారు. ఆపరేషన్ చేయుతకి మంచి స్పందన వస్తుందని, గత నాలుగు నెలల్లో మొత్తం 203 మంది లొంగిపోగా.. 66 మందిని అరెస్ట్ చేశామని పేర్కొన్నారు.